గ్రహస్థితి:

మేషంలో శుక్ర, కేతువులు, వృషభంలో సూర్య, బుధులు; కర్కంలో గురువు; లియలో శనీశ్వరుడు; వృశ్చికంలో చంద్ర; మీనంలో కుజుడు, రాహువు కుంభ, మీన, మేష, వృషభాలలో.

* * *

బంగారు ధర గత వారం కన్నా కొద్ది తగ్గుదలలో వుంటుంది.

వేరుశనగపప్పు, నూనె ధరలు 8 వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు పెరుగుదలలో ఉండి, 12 తరువాత తగ్గే సూచన లున్నవి.

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

శుభ, సంతోష కార్యాలు నెరవేరుతవి. ఈ సమయంలో మీరు యితరుల మాట ప్రకారం వ్యవహరించటం జరుగుతుంది. అందువల్ల క్షేమం, ఖర్చులు మీ శక్తికి మించిపోయి పెద్ద భారమవు అవుతవి. కొన్ని లోటుపాటులు కూడా కలుగవచ్చును. అయితే, మీరు మీ జాగ్రత్త మీరు లోతిగా వహించినట్లయితే. వ్యవహారాలు ఈ వారం అనుకూలంగా ఉంటుంది. ఖర్చు చలామణీ బాగా సాగుతుంది. చిక్కు వ్యవహారాలు పరిష్కారం అవుతవి. పాడి పశువులను, విలువగల వాహనాలను కొనుక్కొనే ప్రయత్నం అప్పుడు పెట్టుకొనవచ్చు. వీటి మూలంగా నష్టం సంభవించవచ్చు. వృత్తి, ఉద్యోగాలలో అంతగా అనుకూల కాలం కాదు. 10, 11 తేదీలలో పెద్ద ఖర్చులు; శుభకార్యాలు; ప్రయాణాలు.

వృషభం : [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం డబ్బు విషయాలలో చాలా యోగదాయకంగా ఉంటుంది. ఇతరుల చేతినుంచి రావలసిన డబ్బు, స్థిరాస్తి మొదలయినవి ఈ వారం చివరి రోజులలో క్రమం లేకుండా చేతికి వస్తే అవకాశాలు కనబడుతున్నవి. కుటుంబంలో, స్వజనం మధ్య కలక కలిగించే కలతలు ఏర్పడుతవి. ఇందువల్ల మీరు లాభకరమైన బాధ్యతగల పెద్ద వ్యవహారంలోనికి వాటిని, యితరులు చేతలో అప్పగించటం, అవి, మీరు అనుకొన్న మాదిరి జరుగక అవసరంలేని ఖర్చులకూ, అసంతృప్తికీ దారి తీస్తవి. వారం మధ్య కాలంలో అప్పుల శుభకార్యాల నిమిత్తం చిన్న ప్రయాణాలు చేస్తారు. కోర్టు వ్యవహారాలు అనుకూలం అవుతవి. వృత్తిలో వృద్ధికి అవకాశాలు ఉన్నవి. 13, 14 తేదీలలో ఆశలకు పోయి మోసపడటం; ఆరోగ్యం; వివాదాలు.

మిథునం : [మృగశిర 3, 4 పా. ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం విజయవంతమైన కాలమే. మీ ఆలోచనలు కార్యరూపం పొందటానికి అవకాశమైన పథకం ఎంపికతో క్రమపడుకుంటూ సమయం గడుపుతుంది. తూర్పు, ఆగ్నేయ దిక్కులనుంచి శుభ, లాభ, జయ వార్తలు వింటారు. ఈ సంబంధంలో దూరపు ప్రయాణాలు అంత సులభంగా కావు. లౌకిక వ్యవహారాలలో జయప్రదంగా ఉంటుంది. స్థిరాస్తి విషయంలో యీవారం లాభదాయకమైన మార్పులు వస్తవి. పిల్లల శుభకార్యాలు నెరవేరుతవి. ఈవారం ఇంత బాగుంటున్నా, తరువు కోపం, మిగుల ఎక్కువ ఉంటవి. ఈ విషయంలో మనస్సును ఏకాగ్రతలో ఉంచుకొనటం అవసరం. వ్యాపార, ఉద్యోగాలలో బాగా రాణింపుకు వస్తారు. 12, 13 తేదీలలో ఎందుకు చిరాకులు, పిల్లలవల్ల ఆనందం.

కర్కాటకం : [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

పైకి ఏ లోటుపాటులు తెలియవు. జీవితం సరదాగా హాయిగా సాగిపోతున్నట్లే కనబడుతుంది, కాని, మనస్సుకు ఏమాత్రం శాంతి ఉండదు. ఈవారం డబ్బు సంబంధమైన చిక్కు ఎక్కువగా ఉంటుంది. వారం మొదటి రోజులలో కొంత అనుకూలత కలిగేటట్లు కనబడినా వారం రెండవ భాగంలో ఉపద్రవాలు ఎక్కువగా అవుతవి. సహాయం చేయదగిన, చెప్తామని అభయమిస్తూ మిత్రులు అప్పులు ఈ సమయంలో ఏమీ చేయలేరు. పుణ్యకార్యాలు, ధర్మ కార్యాలు ఎంతో శ్రమతో నిర్వహించవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాల విషయంలో యీవారం త్రిప్పుట ఎక్కువగా ఉంటుంది. పిల్లల శుభకార్యాలకు సంబంధించిన ప్రయత్నాలలో డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుందే గాని, ఒక దారి ఏర్పడదు. 13, 14 తేదీలలో విజయవార్తలు; భూషణ; వాహనాలాభం.

సింహం : [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం గ్రహబలం ప్రాధాన్యతవంతంగా ఉంటుంది. పైన మొదట్న ప్రయత్నాలు తృప్తికరంగా కార్యరూపం పొందుతవి. శ్రమ ఎక్కువ. డబ్బు ఖర్చు ప్రయాణాలు కూడా ఎక్కువ. కుటుంబంలో శాంతి, సౌస్థిత కనబడవు. ఒకరితో ఒకరు సదా వివాదాలాడుకొంటూనే ఉంటారు. ఇంటికి వెలుపల, లౌకిక వ్యవహార రంగంలో కనబడే మంచి లక్షణాలు ఇంటిలో కనబడవు. బంధువులు, మిత్రులు, ఖర్చులు, భార్యలు తలపైన మోస్తారు. దీనివల్ల భాధ్యతగల స్వంత పనులను సరిగా, సకాలంలో నిర్వహించుకోటానికి అవకాశం దొరకదు. వృత్తి వ్యాపారాలలో లోగడ కన్నా బాగుంటుంది. 8, 9 తేదీలలో ఆకాశ భోజనం; చిత్త ఆశాంతి.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.]

గతవారం ఉన్న ప్రశాంతత యీవారం ఉండదు. చిక్కు సమస్యలు ఎక్కువ అవుతవి. ముఖ్యంగా డబ్బు, స్థిరాస్తి ఈ సంబంధమైన యిబ్బందులు విశేషంగా ఎదురౌతవి. కుటుంబంలో క్షణ క్షణమూ ఖర్చులు పెరిగిపోతవి. ఎంత డబ్బు తెచ్చినా చాలదు. శుభకార్యాల నెరవేర్చడం తప్పనిసరి అవుతుంది. అయితే, మనస్సులో సంతోషం, సుఖమూ కనబడవు. మొండి పట్టుదలతో పీకులాడటం వల్ల కొత్త సమస్యలు వచ్చిపడుతవి. పరోపకారం జేసిపెట్టి నిందలు పైన వేయటానికి ప్రయత్నిస్తారు. వారం మధ్యలో ఆయుధాలు, అగ్ని వంటి వాటి వల్ల గాయాలు తగిలే యోగం ఉంది. వృత్తి ఉద్యోగాలలో మంచి మార్పులు ఏవీ కనబడవు; 10, 11 తేదీలలో హానికరమైన ప్రయాణాలు, ధనవ్యయం.

తుల : [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈవారం ధన, గౌరవాల విషయంలో బాగా యోగదాయకంగానే ఉంటుంది. గత వారం కన్నా యీ వారంలో డబ్బు రాబడి పెరుగుతుంది. అప్పుల శుభ సంతోష కార్యాలలో బాధ్యతలను పైన వేసుకొని, తృప్తికరంగా నిర్వహిస్తారు. ఈ సంబంధంలో ప్రయాణాలు సాగుతవి. మీకు సుఖము, స్వస్థత అమరవు. ఈ వారం రెండవ భాగంలో అకస్మాత్తుగా పెద్ద ఆరోగ్యం చేసే అవకాశాలు ఉన్నవి. జాగ్రత్తగా ఉండండి. సాహసపు పనులకు దిగరాదు. వృత్తి వ్యాపారాలలో లాభదాయకమైన పడక కనబడుతుంది. అయితే వివాదాలు, అశాంతి ఎక్కువ. స్థిరాస్తి కోసం డబ్బు ఖర్చు చేస్తారు. 13, 14 తేదీలలో వివాదాలు; ప్రయాణాలలో చిక్కులు.

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

ఈ వారం కూడా అశాంతివంతంగానే ఉంటుంది. చేసే ఆలోచనలూ, జరిగే నడకకూ సంబంధం ఉండదు. రాబడికన్నా ఖర్చులు యెక్కువగా పెరిగిపోవటంవల్ల డబ్బుసర్దుబాటుకు యాతన పడవలసి వస్తుంది. మిత్రులుగా ఉండే వారితో వివాదాలు ఏర్పడుతవి. శుభకార్యాల విషయంలో అకస్మాత్తుగా పేచీలు ఏర్పడి, జరుగుతూ ఉన్న పనులు మధ్యలో నిలిచిపోతవి. కుటుంబంలో, స్వజనం ఆరోగ్యం సరిగా ఉండకపోవడంవల్ల కూడా చికాకు ఏర్పడుతుంది. లాభాన్ని ఆశించి సంపాదించిన స్థిరాస్తివల్ల పాడి పశువులు మొదలయిన వాటివల్ల శ్రమ ఖర్చులు ఎక్కువ అవుతవి. వృత్తిలో తిప్పట ఎక్కువ. లాభం తక్కువ. 12, 13 తేదీలలో గాయాలు, తగాదాలు; కుటుంబంలో చిక్కులు.

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

అసాధ్యమైన కాలం. ఎంతో డబ్బు ఖర్చు అవుతుంది. కాని, మీకు సౌఖ్యం, సంతోషం కనబడవు. మనస్సు అసాధ్యమైన చిక్కు సమస్యలతో ఉక్కిరి బిక్కిరి అవుతూ ఉంటుంది. పిల్లల క్షేమాలోగ్యాల విషయంలో ఎక్కువ జాగ్రత్త అవసరం. స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలు ఒక దరిని ప్రోత్సాహవంతంగా కనబడుతున్నా ధైర్యంతో ముందుకు సాగిపోవడానికి వీలు లేకుండా కొన్ని ఆటంకాలు వచ్చిపడుతవి. ఈవారం త్రిప్పట కూడా ఎక్కువ. వ్యవహార విషయాలు ఎటూ తేలకుండా, కొంత ఆవేదన కలిగిస్తవి. వృత్తిలో గౌరవ మర్యాదలు బాగుంటవి. 11, 12 తేదీలలో పిల్లలకు ఆరోగ్యం, త్రిప్పట.

మకరం : [ఉత్తరాషాఢ 2, 3, 4 పా శ్రవణం ధనిష్ఠ 1, 2 పా.]

ఇంకా కొన్ని సమస్యలు ఉంటున్నా, గత వారం కన్నా యీ వారం బాగుండేటట్లే అనే కనబడుతుంది. ముఖ్యంగా డబ్బు స్థిరాస్తి ఈ సంబంధమైన ప్రయత్నాలలో డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుంది. కాని, ఒక దారి ఏర్పడదు. 13, 14 తేదీలలో విజయవార్తలు; భూషణ; వాహనాలాభం.

కుంభం : [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

పైకి కనబడేటంత యోగకాలంగా ఉండదు. గౌరవానికీ, హోదాకు, లోపం ఉండదు. ధనదాయం ఖర్చుల సమానాలుగానే ఉంటవి. అయితే ఆలోచనలు, ప్రయత్నాలు మరుకుగా ప్రోత్సాహవంతంగా ముందుకు సాగవు. ఒక ప్రయత్నానికి మరొక ప్రయత్నంతో సంబంధం ఉన్నట్లుగా కనబడి, ఏదీ అనుకూలతకు రాక నిలిచి ఉంటవి. స్థిరాస్తి సంపాదన ఆలోచనల స్థితి కూడా ఇట్లాగే ఉంటుంది. ఎంతో ఆవేదనగా కనబడే ధూరపు ప్రయాణాలు సాగవు. వృత్తి వ్యాపారాలలో లోగడకన్నా కొంత పెంపుదల కనబడుతుంది. వ్యవహారపు సమస్యలు, ఏ రూపానికి తేలుతవో సందిగ్ధ స్థితిలోనే ఉండిపోతవి. 13, 14 తేదీలలో స్వజనంలో కలతలు; అసౌఖ్యం.

మీనం : [పూర్వ భాద్ర 4 వ పాదం. ఉత్తరాభాద్ర, రేవతి.]

గత వారం కన్నా యీ వారం కొంత మేలు. కొంత కాలంనుంచి తీరకుండా ఉంటూవున్న స్థిరాస్తి పేచీలు, డబ్బు చిక్కులు, యిప్పుడు ఒక దారికి వచ్చి అశాంతి తగ్గే అవకాశాలు కనబడుతున్నవి. కుటుంబపు ఉపద్రవాలు, ఇంకా సురిక్కొన్ని రోజులపాటు ఉంటవి. అయితే, వెనకటికన్నా తీవ్రరూపం పొందవు. వ్యాపారంలో, డబ్బు సంబంధంలో ఏర్పడిన చిక్కులు, భాగస్తుల వలన కూడా ఉండి బాధ్యత పహస్తూ ఉన్నవారి వల్ల ఏర్పడిన ఉపద్రవాలు ఈ వారంనుంచి తగ్గే అవకాశాలు ఉన్నవి. ఉద్యోగంలో ఇంతకుముందు ఉన్నత ప్రోత్సాహకర వాతావరణం ఉండదు. 11, 12, 13 తేదీలలో శుభకార్యాలు; పజ్జన్న గోష్ఠి.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి, 147/11 డి, బాలాజీ నగర్, మద్రాసు—14.

తారాబలం-చంద్రబలం

1958 జూన్ 8 వ తేది ఆదివారంనుంచి జూన్ 14 వ తేది శనివారంవరకు

"శోభ"

పొన్నలూరి బ్రదర్స్‌వారి కొత్త చిత్రం

పొన్నలూరి బ్రదర్స్‌వారి 'శోభ' చిత్రం గత 26 వ తేదీని పాలస్ టాకీస్‌లో ప్రత్యేక ప్రతినిధులకు ప్రత్యేకంగా ప్రదర్శించబడింది.

సంగ్రహంగా చిత్రం కథ యిది :

సంపన్న కుటుంబంలో పుట్టిన శోభిని ఆమె ఐదో ఏట పుట్టినరోజు పండుగినాడు దొంగలు తమ గూడెములకు ఎత్తుకుపోతారు. ముఠా నాయకుడు లాలాఅమెరు రాణి అని పేరు పెట్టి పెంచుతాడు. నాట్యకత్తెగా చేసి వీధులో వాళ్ళు ఇచ్చిన డబ్బు సంపాదిస్తూ వుంటాడు. ముఠా నాయకుని చెల్లెలు, కూతురు కమ్తూరి, రాణి కలిసి మెలిసి మసులుతూ వుంటారు.

రాణి నాట్యం చూసి రాజా అనే యువకుడు ప్రేమిస్తాడు. తండ్రి పూరు పేరు లేని పిల్లతో పెళ్లికి పిల్లేదంటాడు. ముఠా నాయకుడు లాలాయే ఆమెను చేపట్టచూస్తాడు. రాణిని లాలానుంచి విడిపించి మేనత్త దగ్గర అప్పగించి రాజా తండ్రి కబురుకు లోబడి వెళ్లిన సమయంలో లాలా తిరిగి ఆమెను ఎత్తుకుపోగా పోలీసుల సహాయంతో రాజావచ్చి ఆమెను విడిపిస్తాడు. చివరకు రాణి ఏనాడో దొంగలు ఎత్తుకుపోయిన తన చెల్లెలి కూతురు శోభేనని గ్రహించి రాజా తండ్రి రాజా, శోభల వివాహానికి సమ్మతిస్తాడు.

శ్రీ డి. నరసరాజుగారు ఈ చిత్రానికి మాటలు వ్రాశారు. మాటలు బాగున్నవి. శ్రీ వసంత కుమారరెడ్డిగారు పాటలు వ్రాశారు. జానపద నృత్యాలకు సంబంధించి శ్రీ 'ఎల్లోరా' రెండు పాటలు బాగున్నవి. సేద్య గాయకుడు శ్రీ ఏ. ఎం. రాజా చిత్రానికి సంగీత దర్శకత్వం వహించారు.

చిత్రానికి శ్రీ కమలాకర కామేశ్వరరావుగారు దర్శకులు. శ్రీ ఎస్. టి. రామారావు రాజాగాను, శ్రీమతి ఆంజనీదేవి శోభ (రాణి) గాను చక్కగా నటించారు. రమణారెడ్డి, శంభు పాత్ర చాలా బాగుంది.

కమ్తూరిగా శ్రీమతి రాజసులోచన, లాలాగా శ్రీ ఎముక్కామల కూడా బాగా నటించారు.

సినీతార కుమారి జమున సోదరుని ఉపనయనం

మద్రాసు, జూన్ 6—సినీతార కుమారి జమున సోదరుడు, శ్రీ సిద్ధాన శ్రీనివాసరావుగారి కుమారుడు చిరంజీవి ఎస్. గిరిధర్‌కు నిన్న ఉదయం అడయార్‌లోని వారి స్వగృహంలో ఉపనయనం జరిగింది. ఉదయం ఉపనయనానికి, రాత్రి విందుకు, విందుకు పిదప అడయార్ ఆర్ట్స్ అకాడమీ ఓపెన్‌ఎయిర్ థియేటర్‌లో ప్రొఫెసర్ మెహద్రీ, ప్రొఫెసర్ హరిహరన్‌ల నాట్య ప్రదర్శనాలు కనిపించగా, వినోద ప్రదర్శనాలకు సినీ రంగంలోని వారు, యితరులు అనేకమంది హాజరైనారు.

చిన్నకథ

నిమిత్తమాత్రులు

శ్రీ కొండముది హనుమంతరావు

ఉలిక్కిపడి లేచాడు భాస్కరం.

కిటికీలు వచ్చేముందు ఫ్లాట్‌ఫారంలా ఇల్లంతా కోలాహలంగా ఉంది. భాస్కరానికి అసలు విషయం మేమిటో అర్థం కాలేదు. కళ్లు తుడుచుకుంటూ గదిలోనుంచి నడిమింట్లోకి వచ్చాడు.

రామనాథం చేతిలోని పేపరు చూసేసరికి భాస్కరానికి గుండె లాగినంత పనయింది. అడుగు ముందుకు పడలేదు. గడపదగ్గరే నిల్చుండిపోయాడు—

నిజం చెప్పాలంటే భాస్కరం ఇంటర్మీడియట్‌లో చదువుకుంటు కొంచెం అశ్రద్ధ చేశాడు. ఏల్లెటూరి జీవితం నుంచి పట్టణ వాసం. చేతినిండా డబ్బు. అదుపాజ్ఞలలో పెట్టే పెద్దవా ళ్లేవరూ లేరు. సినిమాలకూ, స్నేహితులకూ కొదవ లేకపోయింది. చదువంటే యిష్టం లేకపోలేదు గాని విలాసాలకూ, వినోదాలకూ ఖర్చు పెట్టగా కాలం చదువుకు మిగలలేదు. డబ్బంటే తనకు మార్కులు రావాల్సి ఉంటే ఖర్చుపెడుతుండు రాసిపెట్టి ఉంచిన విధంగా జరగిట మేమిటి ? అయితే తనకు థర్డ్ క్లాసు రాసిపెట్టిఉందా? అలా ఏలా జరుగుతుంది ? తను చదివిన ప్రశ్నలే పరీక్షలో అడగటంతో చాలా బాగా, సంతృప్తికరంగా వ్రాశాడు. ఫస్ట్‌క్లాస్ మార్కులు ఏస్తాయని అంచనా వేసుకున్నాడు. పోనీ తన అంచనా తప్పేసుకున్నా దనుకుంటే కనీసం సెకండు క్లాసయినా రావాల్సిందిగా!

ఆలోచించకొద్దీ విషయం చేయి మీరిపోతుంది. మనసులో అల్లకల్లోలం చేస్తున్నది.

"లేచిరా! నాయనా!" తల్లి మరోసారి హెచ్చరించింది.

"వస్తాశే. నువ్వు పో!"

"కాఫీ చల్లారిపోతోంది. తొందరగా రా బాబూ! మళ్లీ చల్లారిపోతే నువ్వు తాగలేవు" అంటూ భాస్కరం తల్లి వంటింట్లోకి వెళ్లింది.

భాస్కరం ఉత్తరం చదువుకోసాగాడు.

"మిహారాజశ్రీ రామనాథంబహదూరికి శరభయ్య అనేక నమస్కారములు చేసి వ్రాయునది—

నేను మిమ్మ ఇక్కడికి జేరాను. ఫిజిక్స్ లెక్చరరు ఈ ఊరి కాలేజీ ప్రిన్సిపాలు. మన పూరినుంచి బయల్దేరి వచ్చినప్పటినుంచి ప్రయత్నించి—డబ్బు పెట్టాల్సిన చోట డబ్బు పెట్టి, మాట సుకుమారమైన రామారావు మనసు సంక్లుభిత చెయుంది.

"వస్తాదోయ్!" అంటూ బరువు గుండెలతో వెళ్లిపోయాడు రామారావు.

ఇలా రామారావు వెళ్లాడో లేదో, రామారావు తండ్రి అలా వచ్చాడు.

"ఏరోయ్ భాస్కరం! నీకన్నా మావాడే నయం! ఏం చదువకపోయినా సెకండు క్లాసులో పాసయాడు. . . . "

భాస్కరం తల వంచుకున్నాడు—అంతకన్నా చేయుదగ్గ దేమీ కన్పించలేదు.

".....దీన్నిబట్టి నా కొకటి అనిపిస్తున్నది" తను కనిపెట్టిన మహత్తర సత్యాన్ని బట్టబయలు చేయబోతున్నట్లు అక్కడ ఆగి భాస్కరం వంక చూశాడు రామారావు తండ్రి.

"ఏమిటో ఈయన కన్పించేది! అయినా ఏందాం!" అనుకుని తల ఎత్తాడు భాస్కరం.

"పన్నా గంటలు చదివావూ—అని కాదు మనం ఆలోచించట్సింది. ఎంతవరకు బుర్ర కెక్కింది ?—అసలు బుర్ర తాలూకు తెలివి, గ్రహింపు శక్తి ఎంత?—అని మనం చూడాలి. ఏమంటావు ?

రామారావు తండ్రి మాటలు భాస్కరం చెవోట్ల పిలువునా గహింపజేసినయ్. ఆ మాటల్లోని వ్యంగ్యం మనసుని ఛిన్నాభిన్నం చేసింది.

భాస్కరం మౌనం దాల్చటంతో రామారావు తండ్రి మెల్లగా లేచి—"దిగులుపడవాక. శీరు పట్టే గిన్నెలో నాలుగు శీర్లు పిళ్లు పోయాయంటే ఎలా సాధ్యమవుతుంది ? శీరు పట్టే పద్ధతీ. మగతా మూడు శీర్లూ నేలపాలు అవుతయ్....." అంటూ వెళ్లిపోయాడు.

తలుపులు తీసివుంటే ఇలాగే ఎంతోమంది వస్తుంటారు—అనుకుని తలుపులు బిగించుకుని కూర్చున్నాడు భాస్కరం.

"ఇప్పుడు తలుపు లేసుకుని లోపల కూర్చుంటే ఏం లాభం ? ముందే ఉండాలి ఆ బుద్ధి. రోడ్డు మీద పిశాచుల్లా చేయకుండా, సినిమాహాళ్లు చుట్టూ తిరగకుండా ఇలా తలుపు లేసుకుని గదిలో కూర్చోని చదువుకుంటే ఇలా ఎందుకయ్యేది." రామనాథం మాటిపోటి మాటలు తలుపు లనూ, గోడలనూ చేదించుకుని హృదయ కవాటాలు తెరుచుకుని శూలాల్లా వచ్చి గుచ్చుకున్నయ్.

"ఎందుకండీ వాడి నలా అంటారు ? వాడు చదివినోణ్ణో వాళ్ళుకు ఏం చేస్తాడు ? చెప్పండి. చదువకపోతే అనుకోవాలి గాని. వాడి మొహం చూస్తేనే తెలుస్తుంది—ఎంతగా చదివాడో. పిచ్చి నాయన! నగుబాటుపోయి వచ్చాడు ఇంటికి. వచ్చి రెండు నెలలయినా ఇంతవరకు కోలుకోలేదు."

తల్లి చల్లని మాటలు తండ్రి నిరిసి శూలాలను లాగి గాయాల్ని సయం చేసినయ్.

పదకొండు గంట లయింది.

"అన్నాని క్షేమంగా వస్తేచిడుందా? లేదా ?" అమ్మ తలుపు తట్టింది.

గదిలో నుంచే సమాధానిచ్చాడు భాస్కరం.

"నా కాకలి కావటంలేదు."

"రోజూ పది గంటలకే తినేవాడి—పదకొండు అయ్యింది. లయినా ఆకలి కాకపోవట మేమిట్రా! స్నానం చేద్దువుగాలి."

"ఇప్పుడు కాదు."

"ఇప్పుడు కాదు, ఇంకెప్పుడు? ఒంటి గంటకా తినేది ?"

"ఒంటి గంటకు కాకపోతే నాళ్లింటికి తింటా ? మీ రిందరూ కనీయండి."

"మీ నాన్నగారు భోంచేశారు, నువ్వేమైనా నేనను తినను."

"నేను వస్తానులే. నువ్వు భోంచేయి."

"సరే నువ్వు వచ్చేదాకా వంటింట్లో కనిపెట్టుకు కూర్చుంటా. ఏం చేస్తావు! విన్నట్లా ఉంటే నే నెట్లా తింటాను ?"

అమ్మకోసం భాస్కరం స్నానం చేసి, అన్నం ముందు కూర్చున్నాడే గాని—అన్నం సయించింది కాదు.

దిగులుగా గదిలో కూర్చున్నాడు.

శరభయ్య వచ్చాడు.

"ఏరా అబ్బాయ్ ! భాస్కరం! మీ రిజల్ట్ వచ్చాయటగా! పొద్దున విన్నాను. కాని, రావటానికి ఇప్పటిదాకా తీరుబడి కాలేదు. థర్డ్ క్లాసులో పాసయినావటగా!"

పొద్దుటినుంచి ఇదాంటి మాటల కతను అలవాటు పడిపోవటంతో అతని హృదయం రాటు తేలింది. అవునలేదు. కాదనలేదు. నిర్లిప్తంగా తన కేసీ పట్టనట్టు కూర్చున్నాడు.

సమయంకోసం కాచుకున్నట్టున్న రామనాథం అందుకున్నాడు.

"అదయినా నీ తలవేగా! నా కనులు పీడి మాటలమీద ఎప్పుడో పోయింది సమ్మకం. ఇంటర్లోనూ ఇలానే చేశావు కదా అని ఈసారే ముందు జాగ్రత్త పడ్డాను. లేకపోతే అసలు తప్పేవాడేకదా! ఇప్పటికే థర్డ్ క్లాసులో పాస్ అయ్యాడంటేనే అంపిన్న తరగలేకుండా ఉన్నాను. అప్పుడు తల ఎప్పుడు పెట్టుకోవాల్సి వచ్చేదో! ఏమంటావు బావా!"

"అవును మరి ! ఫ్రూఫ్ అందరూ మీవాడు మంచి తెలివిగలవాడనీ, చురుకైనవాడనీ అనుకోవడ మాయెను. అలాంటివాడు థర్డు క్లాసులో పాసయ్యాడంటే నువ్వేమైనా పెట్టుకొని ఎవర్నయినా పలకరిస్తావు ? తప్పితే మొహంమీదే అడిగేవారు నన్ను. అందుకనే అంత కష్టపడి నేనూ ప్రయత్నించింది. నేను చెప్పలేదూ ఆయన ఆ ఫేస్—దాన్ని పంచివాడు. మనం చెప్పినట్లు చేశాడు. అసలు సెకండు క్లాసు ఇప్పించేవాడే వీలయింది కాదేమో !"

"అంతే అయుంటుంది. మరీ ఏ ఏడో, ఇదేనో వాళ్ళుకు వచ్చి ఉంటాయి. వాటిని యాభై చేయటం అంటే మాటలా మరి ?"

భాస్కరం వారిద్దరి సంభాషణంతా విన్నా వినన్నట్లుగా కూర్చున్నాడు.

రామనాథానికీ, శరభయ్యకూ—భాస్కరం మౌనం ఆశ్చర్యం కలిగించింది.

పోస్ట్‌మాన్ ఉత్తరం ఒకటి తెచ్చి ఇచ్చాడు శరభయ్యకు—"మీ రిక్కడే ఉన్నారే!" అంటూ.

శరభయ్య కవరు చించి చూశాడు. పరీక్షలు. ఫేస్ ఎగ్జామినర్ దగ్గర నుంచి.

"ఇది చదువు భాస్కరం. వాకు కన్పిడి, వాడిదు. కళ్లజోడు లేకపోతే" అంటూ శరభయ్య ఆ ఉత్తరం భాస్కరానికి అందించాడు.

భాస్కరం ఉత్తరం అందుకుని, చదువ సాగాడు—

'శ్రీశరభయ్యగారికి—

(నిగతా 5 వ పేజీలో)

రూపవాణి

అమెరికాలో భారతీయ చలనచిత్రాల ప్రదర్శన

రాబడి దృష్ట్యా చూసినా, విస్తృతమైన మార్కెట్ దృష్ట్యా చూసినా ప్రపంచంలో అమెరికాదే అగ్రస్థానం అయినప్పటికీ పెక్కు సంవత్సరాలుగా అమెరికా, ఇటలీ బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్సు, స్పెయిన్, మెక్సికో, జపాన్, హాంగ్‌కాంగులనుంచి చిత్రాలను దిగుమతి చేసుకొంటూ వుండడం జగద్విదితమైన విషయమే.

అమెరికాలో ఇండియా వాణిజ్య ప్రతినిధి ఒకరున్నారు. ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎగుమతి సలహా సంఘంలో సభ్యుడుగా వున్నాడు. అయినప్పటికీ భారతీయ చలన చిత్రాలకు అమెరికన్ మార్కెట్‌లో ప్రవేశం కలిగించడం విషయమై అంత శ్రద్ధ వహించబడినట్లు కనిపించదు. అయితే యిటీవల ఒక పత్రికలో అమెరికా దిగుమతి చేసుకొంటున్నవి దేశీ చిత్రాల విషయమై ఒక ప్రకటన జరిగింది. ఆ ప్రకటన జరిగినంతనే తగిన ప్రయత్నం చేసే పక్షంలో అమెరికాలో భారతీయ చలన చిత్రాల ప్రదర్శనకు అవకాశం కలిగించవచ్చునని తేటపడ్డది. దీనికి అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వ సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖ క్రిందటి వారం న్యూఢిల్లీలో అమెరికాకు భారతీయ చిత్రాలను ఎగుమతి చెయ్యడం విషయం చర్చించే నిమిత్తం విదేశాలకు చలన చిత్రాలను ఎగుమతిచేసే వారిని పిలిపించి సమావేశం జరిపింది. ఈ సమావేశంలో ఏమి జరిగినదీ తెలియదు కాని ఈ ప్రయత్నమైనా వృథా కాబోదనే విశ్వసించవచ్చు.

గత సెప్టెంబర్‌లో కేంద్ర ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వ శాఖ భారత చలన చిత్ర పరిశ్రమలోనివారిని ఒక ఎగుమతి సలహా సంఘంగా ఏర్పాటు కావడం నిమిత్తం ఆహ్వానించింది. ఆ ప్రయత్నం పర్యవసానం యింతవరకూ తేలలేదు. అలాగే ఈ ప్రయత్నం కూడా వరిణమించరాదనే ఆశిస్తున్నాము. ఒకవేళ అటువంటిదే కనక జరిగితే దానికి పరిశ్రమనే నెపంపెట్టవలసి వుంటుంది. అయినా ఫిల్ముల ఎగుమతి వ్యాపారం చేస్తున్న సమూహులు గాని, ఫిలిం ఫెడరేషన్‌గాని ఈ విషయంలో అంత ఆసక్తి ప్రదర్శించనే లేదు. ప్రభుత్వం, పరిశ్రమదారులు సమావేశాలు జరిపినంతమాత్రాన ఫలితం వుండబోదు. తగిన కృషి జరగాలి. జపాన్, ఇటలీలు అమెరికాకు విశేషంగా తమ చిత్రాలను ఎగుమతి చేస్తున్నవంటే దానికి అవి తమ ఎగుమతి వ్యాపార సంస్థల ద్వారా క్రమవిధానాన్ని అనుసరించి చేసిన ప్రయత్నమే కారణం.

కేవలం ఒక్క అమెరికన్ మార్కెట్‌పైన మాత్రమే ప్రభుత్వం తన దృష్టి నే కేంద్రీకరించవలసినవని లేదు. మన చిత్రాలను అంతోయింతో ప్రదర్శిస్తున్న యితర దేశాల విషయం కూడా శ్రద్ధాసక్తులతో యోచించవలసివుంది. బ్రిటన్, ఇటలీల వంటి దేశాలే తమ చిత్రాలు కూడా సర్వోత్తమంగా వున్నప్పటికీ అమెరికన్ మార్కెట్‌లో నిలకడ సాధించడానికి చాలా కష్టపడుతున్నవి. కాగా విదేశాలలో భారతీయ చలన చిత్రాల ప్రదర్శన విషయమై ఒక క్రమబద్ధమైన, విశిష్టమైన పథకాన్ని రూపొందించుకొని వ్యవహరించవలసి వున్నాము.

అంతర్జాతీయంగా అత్యుత్తమ చిత్రమని పేరుపొందిన 'పథేర్ పాంచాలి' చిత్రాన్ని ప్రదర్శించడానికి అమెరికన్ థియేటర్లు విముఖత్వం చూపినవంటే మనం ఎంత తీవ్రమైన కృషి చెయ్యడం అవసరమో బోధపడుతుంది.

బ్రిటన్, ఇటలీలు తమ చిత్రాలకు అమెరికాలోను, యితర దేశాలలోను గిరాకీ కలిగించడానికి అనేక విధాలుగా ప్రయత్నించినవి. తమ చిత్రాలలోని నటీనటులను గురించి బహుళంగా ప్రచారం చేసినవి. అలాగే మనం కూడా మన చిత్రాలను గురించి, నటీనటులను గురించి ఆకర్షణీయమైన పద్ధతులలో ప్రచారం జరిపించాలి. మన నటీనటులు అక్కడ స్వయంగా కనిపించే ప్రీరాట్లు చెయ్యాలి. ప్రచారం సాగించడానికి ప్రత్యేకమైన సంస్థ వుండాలి. ఇవేమీలేకుండా అమెరికాలో మన చిత్రాలు ప్రదర్శించాలి అనుకోవడం కేవలం వూహాగానంగానే వుండిపోగలదు.

—('స్క్రీన్' నుంచి)

చిత్రజగతి

బొంబాయి, జూన్ 5—జూన్ 6 వ దేశవ్యాప్తంగా విడుదల కానున్న ఫిల్ము డివిజను వారి డాక్యుమెంటరీ చిత్రంలో వేలి ముద్రల, కాలిముద్రల కార్యాలయం చేస్తున్న కృషి చిత్రీకరించబడింది.

* * * *

అన్నపూర్ణావారు తెలుగు, తమిళ భాషలలో నిర్మిస్తున్న అన్ని పరీక్ష చిత్రం పూర్తి కావస్తున్నది. ఈ చిత్రంలో శ్రీ ఏ. నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి, రమణారెడ్డి, కుటుంబరావు, శ్రీమతులు సావిత్రి, కన్నాంబ ముప్పుగురూ పాల్గొంటున్నారు. శ్రీ ఆదుర్తి సుబ్బారావుగారు దర్శకత్వం వహిస్తున్నారు.

* * * *

పొన్నలూరివారి మూడవ చిత్రం "త్రైబలం" తెలుగు, తమిళ, హిందీ భాషలలో

సూరన సృష్టించిన సుందర పాత్రలు

ఆంధ్ర ప్రబంధ కవులలో సూరనార్యు డద్వితీయుడు. ఇందతిశయోక్తి యూహంతయు గనుపించదు. అట్లని పెద్దనాది కవులను కించపరచుటయును గాదు. పెద్దనాదులు మహాప్రబంధ నిర్మాణమొనర్చినవారు. లక్షణయుక్తమగు శృంగార ప్రబంధ నిర్మాతలలో పెద్దన మొదటివాడు. తరువాత కీర్తింపదగినవాడు రామరాజభూషణుడు. తక్కిన కవులు వీరి ననుసరించి నడచిరి. వీరి యందును గొప్పదనము లేకపోలేదు, కాని సూరన గొప్పదన మెట్టిది? ఇతరులకును, నీతనికిని గల వ్యత్యాసమేమి? యను ప్రశ్నలు గలుగును. వానికి సమాధానములుగా నాతని గ్రంథము లాపాంతముగా చదివిన వారి కితర గ్రంథము లందు గనుబడని విశేష విషయములు చెక్కు లుండెనని యొప్పుకొనక తప్పదు. సూరన స్వతంత్ర కావ్యనిర్మాత; ఇతరులన్నవో పౌరాణిక గాథల నాధారము చేసికొని చిలవలవలలుగా పెంచి రచించిరి. సూరనార్యుని పోకడలు, భావనలు, వర్ణన లన్నియు స్వతంత్రములు; ఇతరులవి యనుకృతులు. వీరి కావ్యములు చదువువుడు భవిష్యద్విషయము హృదయ పలకమున చక్కగానోచరించును. కాని, సూరన గ్రంథములందట్టి తలంపుల కెడ ముండదు. కవి యొక్క కావ్యనిర్మాణ సామర్థ్య మొకటి మాత్రము గనుపించుచుండును. విషయమును బెంచుటయందును, కథా కథనమున సంభాషణమును ప్రధానముగా గావించుట యందును, ఉచిత పదప్రయోగ రచనము నందును, పాత్రౌచిత్య నర్మత విధానమునం దితని కీడే పాటి. కావ్య శిల్పము నందు మాతన మార్గములు వెలార్చి మహోపాధ్యాయుడు.

సూరన కృతములుగా మూడు గ్రంథములు మాత్రమే ప్రచారమునం దున్నవి. 1. రాఘవ పాండవీయము (ద్వ్యర్థి కావ్యము), 2. కళాపూర్ణోదయము, 3. ప్రభావతీ ప్రద్యుమ్నము. గారుడ వంశాతాది కృతులు మృగ్యములు. సూరన కవి పాండితీ ప్రకర్షకు రాఘవ పాండవీయము గీటురాయిని బోలినది. కళాపూర్ణోదయ, ప్రభావతీ ప్రద్యుమ్నములు కవి యొక్క పాటిలేని ప్రతిభను తెలుపుచూ నతని కళాగతిని, భావనా ప్రాగల్భ్యమును, వస్తునిర్మాణ దక్షతా నెరుకపరచును. వలువిధములైన ప్రేమ వర్ణన విధములు మారనార్యుని కావ్య విశేషాంశము లందు ప్రధానము. మరి యీ గ్రంథము నందు విన్నితీరుల ప్రేమ వర్ణనలు మనము చూడజాలము.

హృదోదయ, ప్రభావతీ ప్రద్యుమ్నములు కావ్య ప్రబంధములు. ఒక్కదానిని 'నవల' యొకదానిని నాటకమని చెప్పవచ్చును. రెండు అందలి నాయికా నాయకుల మూలం పింగళి సూరన వర్ణించిన రమణీయ శృంగార వర్ణనము శీ తెరగున మన్నవో తెలిసికొందుము.

సరస్వతీ, చతుర్ముఖులు

కళా పూర్ణోదయ కావ్య తరణమునకు మూలము వాణీ హిరణ్య గర్భుల ప్రణయ కలహము. ఈ విషయము గ్రంథ మాద్యంతము చదివిన గాని యర్థము గాదు. అది యుండనీ! ప్రేమ విశేషమొందును. వాణీ హిరణ్యగర్భులు నూతనులైన దంపతులు గారు. ఒకరి కొకరిపై ప్రేమ లుంతకు ముందుగనే హృదయములందు చిరముగా నెలకొనియున్నది. కాని, ప్రణయకలహ మాధారముగా కొత్త వెలుగులు విరజిమ్మును. కల్పవృక్ష చ్ఛాయలో విగురు పాన్పుపై పాదములు తొడల నిడుకొని శారద యొత్తుచుండగా చతుర్ముఖుడు పవళించియుండెను. అట్టి సమయమున విధాత తన నాలుగు మోములతో శారదా ముఖకమల మాధుర్యమును గ్రోలుటకు యత్నింపనామె ప్రేమంపు బలుకుల "మీ మొగంబులు నాలుగు నీ రీతిగా నువ్విళ్లూరిన నేకాస్యవొకటనే జాలదునే" యని యడ్డుకొనుటకు తలంచెను. అటుపిమ్మట బ్రహ్మ "అంగన ముఖాబ్జమును బట్టిమ్మని వంచి మోవిపై వలుచేర్చి నొక్కించుక నాట నట్లుగా". అందువలన నామె కంఠము నుండి

శ్రీ హనుమనగుత్తి రాధాకృష్ణ శర్మ

యొక మధురారవ ముదయించెను. శారదాదేవి యా శబ్దము నెరుకపడుకుండుటకై మొగము నావలకు ద్రిప్పగా తద్వదనము వోర్వజేని చతుర్ముఖుడు మధుర భాషణములతో రత్న పంజరమున బంధింపబడిన చిలుకకు కథనొక్కటి చెప్పనారంభించెను. ఆ కథా విషయము తమ ప్రణయమునకు సమ్మతిత మొనర్చి విలాసమగా కళాపూర్ణరాజ చరిత్రగా వెరింగించెను. అవ్వలి మోముగా నవ్వు శారద చతుర్ముఖు డెరింగించిన కథను వినినంతనే కోపమును వీడి, కళాపూర్ణుని తలిదండ్రు లెవ్వరని ప్రశ్నించెను? బ్రహ్మ యా తరువాతి వృత్తాంతముసాంతముగా దెలుప, తత్కథా భాగము నందు తమ ప్రణయ కలహమును సమన్వయ మొనర్చి శారదాదేవి భర్తను సమ్మోద నరపి వోలలాడించెను. ఈ ప్రణయ పరిణామము పోవభావ విలాస మందరము, మధురతరము, లోకోత్తరము.

కలభాషిణి

కలభాషిణి కళాపూర్ణోదయ పూర్వ కథకు నాయకురాలు. పుట్టుకతో వేశ్య. గుణవతి. దేవలోక స్త్రీల యందును కన్నను మేలైన రూపసంపద గలది. గర్వరహిత. వేశ్యా జనసామాన్య గుణములు మచ్చునకైన నీమె యందు గనుపింపవు. ఇట్టి మగుణములలోనొప్పిడి కలభాషి జీవనోహర శృంగార వృత్తము ప్రేమ పరిణామముచే నిండుదనము గాంచుచున్నది. కలభాషిణి పలువు వేశ్యా ప్రేమమును తోకి యక్క సంపాదనమునకు జానొప్పగిడిది కాదు. కాముక స్త్రీల వశ వాంగికమును గాక, మానసికమై యుండును. ఈమె పరిపూర్ణ యౌవని. సహజములగు కళ భాషణల కతికిరవము నందును, చాతుర్యము నందును క్రోడ. ఆమె పలువురాడు మణికంధరు మణికంఠరుడు కలభాషిణిని వాంఛించునట్లు గా నారదుని ముఖమునకు మన మెరుంగనచ్చును. కలభాషిణీహృదయము వలకూబరునిపై ప్రేమించక ముందు మణికంధరుని వలకూబరుని ప్రేమించెనా యను విషయమున. బరిశీలింతము. మణికంధరుడు కలభాషిణిని వలచుట మాత్రము నిక్కువమని క్రింది పద్యము వలన తెలియనగును.

మ. తమి బూరీగెల దూగునుయ్యెలల బం
తా లాడుచుం దూగు నా
కొమరుం బ్రాయపు గట్టిగుబ్బెతలయం
మ్రుల్ చక్కగా జాగి మిం
టి మొగంబై చనుదెంచు జీవి గను గొం
టే దివ్య మౌనీంద్ర నా
క మృగీ నేత్రల మీద గయ్యములకుం
గాల్చుచులా గొప్పెడున్.

కాని కలభాషిణి మణికంధరుని వలచినట్టులు గానుపించదు. మణికంధరునిచే రచింపబడిన దండకము కలభాషిణిచే చదివించుట వలన నతనిపై యామెకు వలపు జనించు నట్లొనర్చుటకు నారదుడు చేసిన తంత్రమని యెరుంగవచ్చును. దండకము చదువుట, రచించినవానిని గీర్తించుట ప్రేమకృతములనుగా చెప్పుటకు వీలుగాదు. అట్లనుటచే కలభాషిణి నలకూబర మణికంధరులను వలచినట్లగును. అయ్యది కులస్త్రీ లక్షణములకు దూరము. కాని కలభాషిణి వేశ్య గనుక యుచిత మేమోయని తోచును. పుట్టుకతో వేశ్య యైనను, నడవడికలో కులకాంతా తుల్యముగా చేయవలయునని కవి యొక్క తలంపు. అందువలనచే కలభాషిణిని నాయికగా నొనర్చెను. ఏరీతిగా నీమెకును మణికంధరునకును కలయిక గల్గెనో పరిశీలింతము.

మణికంధరుడు నారదుని శిష్యు డగుటచే ద్వారక కప్పుడప్పుడు వచ్చుచుండును. ఇతడు శ్రీ కృష్ణుని బొగడి పాడుము బహుమానముగా పొందుట మాని కలభాషిణి యతనిని మెచ్చుకొనుచుండెదది. ఇంతమాత్రమున నీమెవానిని ప్రేమించి పొందుట కభిలషించెనని చెప్పుటకు వీలు గాదు. దీని కొక యుదాహరణము. ఎన్నియో కష్టముల కోర్చి తాను పొందినది వలకూబరుడు గాదని, తద్రూపధారియగు వేరొక పురుషుడని తెలిసి వాని హృదయమునకు బాధ గల్గించు టేలయని యాతని తోడి కలయికకు నమ్మతించినది. అదియును గాక వలకూబరుడు తపోవనమున కంబకొగిట నుండునట్లు నీద్దుడు వలుకగా కలభాషిణి కోపించలేదు. స్త్రీకి వ్యాయముగా తాను వలచిన పురుషుడు వేరొక వనిత క్రీడించుట చిన్న కోపము జనించును గదా! కలభాషిణి యుట్టి తలంపు చెప్పుటను గనుపించ వీయలేదు. పరిగదా! అనందించినది. ఏల నగా తాను వలచిన వలకూబరుడు దుష్టుడని. వలకూబరునిపై కలభాషిణి కెట్లు ప్రేమ గల్గినదో చూతము. పొదోట యందు చెలికత్తెలతో సంచరించు సమయమున వలకూబరుడు రంభతో గలసి గగనమున దిరుగుచు నారద సందర్శనమునకై భువి నైకి దిగగా [illegible] వలకూబరుడు యడిగినది. అప్పుడుముందే వలకూబరుని రూప గుణములు వాకిని ప్రేమను చిలిపియుండిన కలభాషిణి కా సాగరానిని కండ్ల యెదుట గాంచుట మోవాళి వృద్ధికి హేతువయ్యెను. అది వృద్ధి యగునా? లేక నడుమ నంతరాయము లేనే సంభవించునా యను సందియము నారదుడు వచించి న క్రింది పద్యమునే కలభాషిణిని గల సంపూర్ణ విశ్వాసము నెరుగనచ్చును.

క. నవతి యన నింకనొకవెన్
భువిలోపల నేరవెదక బోవలయునె యీ
భవళాక్షి నీవ కానే
రవె ద్రైవ నియుక్తి గొంత ప్రాప్తి గలిగినన్.

ఇందులకు కలభాషిణి,

క. నాపుడు నంతటి రూప
శ్రీ వైభవతికి గాక సిద్ధింపునె యీ
ద్రైత నియుక్తియు మాటాం
పేల్ల విధమున బాల్పబడిన విద్మవినేకా!

ఈ పద్యమున అనుమానము, దీనత, నిస్పృహలతో గూడిన వలపు గానిపించును. ఇందే యామెకు గల మనో నిశ్చయము నెరుంగనచ్చును.

సుగాత్రి, శాలీనులు

పూజారిపాలుని వేద పుత్రిక సుగాత్రి. పేరుకు దగిన గాత్ర సౌందర్యము గలిగిన యందగత్తె. ఈమె నాథుడు శాలినుడు. ఇల్లరికపు టల్లుడు. శాలినుని మామగారు గృహస్థాశ్రమము వదలి వానప్రస్థాశ్రమ స్వీకార మొనర్చినాడు. ఇంటి పెత్తన మంతయు సుగాత్రి తల్లి వహించును. ఈమె యొక్కతెయే కుమారి యగుట వలన వంశాధారమున కీమెకైనను కుమారుడు గలుగవలెనని కనులు కాయులుగానవ ఎల్లదురు చూచుచుండెను. సుగాత్రి తల్లి కుమార్తెకు పలు విధములగు నలంకారములు గైసేసి యల్లని కజుకంపగా ఫలితమేమి? "పట్టి రాకపోక లొనర్చి వాని వడతి." ఇందుకు కారణము కథాంతయు పరికించునంతవరకూ వూహ కందరానిది. శాలినుని స్వభావ మెట్టిదనగా సత్త్వగుణ ప్రధానము. నిరాడంబర హృదయము గలవాడు. పై తళుకుల కన్నను నిజమగు గుణములకే వెల గట్టెడివాడు. ఇత డింతటి మంచివాడు గనుకనే యత్తగారు "ఇటువంటివనికిమాలినవాని వెచ్చటను గానవైతిని గనుక."

"పూవుల తోటకైన నిటు
వోయి విహారము చేసి రమ్మనం
గా వలయుంగదా యనుచు"

నారదముతో నల్లని బిలిచి యీ తోట పనులు గావించుటకు కట్టడ గావించినది. ఇది యాతని మంచితనమునకు శిక్ష. ఈ విధమగు నవమానము సంభవించిననుకించిత్తైనను భార్యపైన, అత్తగారి పైన కోపము గలుగలేదు. అట్టి కార్యములు గావించుట శాలినున కమిత యిష్టము. సుగాత్రికి భర్తపై చెప్పరానంతవలపు. మగల కష్టములు చూచి యోర్వజాలదు. తల్లి పలుకుని కెదురాడదు. ఎట్లయినను భర్తను లోగొనుటకు దగిన నైపుణ్యము గలదియును గాదు. కులకాంతలకు దగిన గుణములు గల ముద్దరాలు. ఒక వంక తల్లి వలన భయము; మరొక వంక భర్త పక్షస్థితిని గాంచి దుఃఖము. వేరొకప్రక్క తెలిమి కత్తెల పోరు. తుదకు.

"నలిన వదనయెన్నియ్యాన జిన్న కూ
తురవు గాదు నీవె తొడగి పతికి
దగిన సేవసేయు కగునె యూరకయుండ
వాతడేమియు నవడనుచు నిట్లు"

ఇటీవల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డిగారికి రాజమహేంద్రవరంలో స్థానిక కాంగ్రెస్‌వారు స్వాగత మిచ్చినప్పటి ఫొటో

కొన్ని మెలకువలు నభులు నేర్చినంతనే శృంగార విలాసము శిరిగినది. మగనిపై వానిని చిలుకరించెనే గాని ఫలితము నిరాదరణము. పై తళుకు శెన్నటికిని మనస్సులంధి యగు ప్రేమను పొందనేరవు. గనుకనే సుగాత్రి భర్త యవస్థను చూడజాలక నిరలంకారయై పూలమొక్కలు పెరుగుటకు గావలసిన వనులు చేయుచున్న నామెను జూచినంతనే యతని హృదయమున ప్రేమోదయమై,

చ. అవుడత డట్లు పేర్చుకు ను
మాన్పుని యుద్ధతి నాకలేక "నె
ర్రి పడుచ! యెంత మాన్పిన నె
రింగెడి దానవు గావు నీకు దో
ట పనుల కెంతదూర మక
ట్టా" యనుచుం దన యుత్తరీయ వ
స్త్రపు మునుకొంగు నం దుడిచె
దన్వి కపోలపు సూర్మ బిందువుల్.

చ. తుడిచిన బోక మన్నగరుని
దుర్జనతా మహిమన్ బొరిం బొరిం
బడతి మెరంగు చెక్కిళుల
బర్వెడు ఘర్మము గాంచి యంతనా
బడలిక మాడలేకిడుమ
పట్టుకు బొచ్చి నలంగి తంచువె
క్కుడు తమకంబు తోడ దల
గుచ్చి కవుంగిట గూర్చె నత్తరిన్.

ఇటువంటి ప్రేమతత్త్వము వర్ణనాతీతము గదా! స్వభావ సిద్ధము, నిర్మలము, నిశ్చలతా సమన్వితములైన ప్రేమ విధము సుగాత్రి శాలినుల మూలమున వ్యక్తీకరింపబడెను. పై తళుకులచే చూచువారల మనస్సులను గలతు విలాసినులవలపు కంటెను ఈవిధమగు సాత్విక ప్రేమ నర్వోత్కృష్టమైనది. శాలినుని వల పట్టిది. ఇక సుగాత్రి యొక్క ప్రేమయున్న భర్తృచిత్తమనుసరించిపోవునది. తమ పతివ్రత. తన మహత్త్వమునే పరస్వతిని ప్రత్యక్షము గావించుకొని భర్త వృష్టి భావను బొందకుండ జేసికొనిన సాత్త్వికురాలు. మగని తలలు వెరుగని కారణము యాతని శ్రేయస్సుకై భూషణాదులను ధరించినది. మగడు తనపై నిరాదరము గనుపరచు చున్నను తనపై వలపు మానలేదు. వీరి వలపు కేవల మాంగిక సౌన్యముల నాశించినది గాదు. అంతమాత్రమేయైనచో సుగాత్రికి భర్తపై నెప్పుడో వెగటు గలిగెడిది. మానసిక సంబంధి యగుటచే నతనిని హృదయ పలకమున గనుగొనుచు మంగళసూత్రము నిలిచియుండుటే బహు పుణ్యముగా నెంచి నిశ్చింతగా నుండినది. భర్త యొక్క ప్రేమ స్వభావ సిద్ధమగు లావణ్యము వలన పొందవచ్చునని తెలిసినంతనే యలంకారములు వీడి యాతని యిష్టానుసారముగా నడిచినది. సుగాత్రి తన వలపు శాలినున కెరుకపరచు ఘట్టము చదివిన వెంత కఠిన హృదయమున కేని కరుణ జనించును.

మ. అకటా! యేమని దూరుదాన మిము బా

ధా! వేగుజామయ్యె బొం
దికగా బాదము లొత్తరమ్మనుట గా
నీ, యొంటి యేమో కదా
నికట క్షోణికి వేగుదెమ్మనుట గా
నీ, కొంత వెయ్యంపు బా
నికతో గన్నులు విచ్చి చూచుట యగా
నీ శేద యొక్కింతయున్.

ఉ. చిత్తము వేలొకర్తు వలం
జేర్చి మరల్వగ నేరకేమొ నీ
రత్తరళాక్షి దెచ్చుకొను
డాయక నా వశమైన బంధుడే
దెత్తు నవశ్యమున్ మరియు
దేవరకుంబలె నన్నధూటికిం
దొత్తగుచున్ బనుల్ సలుపు
దున్ నిజమాడెద ద్రైవసాక్షిగాన్.

సుగాత్రి తన భర్తకోరినట్టిది వేరొక స్త్రీయైనచో నామెను దీసికొనివచ్చి సమకూర్చునన్న మాట హృదయమునకు గష్టముగా దోచినను ఆమె యొక్క హృదయమెంతటి పవిత్రమైనదో, తొత్తుగానుండి మరియొక్క స్త్రీకి సేవచేయుదునని పలుకుట కెంతటి మనో బలము కలిగి యుండవలయునన్న విషయముపై నర్యమువలన దెలియును. మరియొక చిత్ర మేమన! పింగళి సూరన కథాసృష్టి యెంతటి ప్రతిభా సంపన్నమైనదో తెలిసికొనవచ్చును.

సుగాత్రి శాలినులకు ప్రేమోదయమైన కొంత కాలమునకే తన్నాశమేర్పడెను. కారణ మేమనగా శాలినుని హృదయమే యుండులకు హేతువు. భార్యయొక్క లేతవయస్సెంత కాలమైనటులే యుండి గర్భధారణ గలుగునట్లు శాలినుడు శారద వలన వరము నందెను. మగని కలయిక వలన పుత్రుడు గలుగునట్లు సరస్వతి వలన సుగాత్రి వరము బొందెను. తన యిష్టమునకు వ్యతిరేకముగా భార్య ప్రవర్తించి నందులకు మనస్సు చివుక్కుమనగా హృదయములో దు మి కె ను. ఇట్లు చేయుట యేటి న్యాయమనవచ్చును? శాలినుడు కోరినది స్వభావసిద్ధమగు లావణ్యము. గర్భము గల్గినవనది నశించునని యది కలుగకుండుటకై వరము గాంచెను. భార్య పొందిన వరముచే తనకోరిక నమ్మయ్యెను. తన స్వభావమునంతయు భార్య యాకళించుకొని యుండెనని నమ్మినవానికందు భేదముకనిపించుట నెరింగినంత నాతనికి విరక్తి గలిగెను. ఇదెంతవరకు సత్యమో చూతము. ప్రేమ రెండు హృదయముల నేకమొనర్చునది. క్షత్రియరామ జీయకముకవ్వుపక్షపాతరామ జీయ

కమే ప్రేమకు ప్రధానమని కవి వర్ణించెను. శాలినుని తలంపు స్వాభావికమా? లేక తద్వరుడ్డమా? యను ప్రశ్నలు గలుగును. వానికి సమాధానము భార్యాభర్తృ సంబంధము కేవలం కామ పరిత్పప్తికే కాక వంశోద్ధరణమునకును సంబంధించినది. అట్టియెడ వంశనాశనమగు కోరిక దుష్టమైనది. శాలినుడు తన ప్రేయసీ శరీర లావణ్యము తగ్గిపోకుండ నుండవలెనని గాక మరొక విధమగా వాంఛించియుండిన బాగుండెడిది. ఇది తగదను విషయములను పింగళి సూరన మరువలేదు. అందుకనియే సుగాత్రికి పుత్రోదయమును సరస్వతి వలన నిప్పించెను. సుగాత్రి శాలినుల తలంపులు వ్యర్థము గాకుండునట్లు శారదా కటాక్షమున సుసంభావ్యత్రిమణి స్వంభుత్రి మొలగువేళ వంశోద్ధరణ కారకుడగు సుతుడు కలభూర్ణుడై తండ్రి ముఖభాసత్తిగను, తల్లి మణిస్తంభుడుగ నుండునట్లు కథను విచిత్రముగా మార్చెను. ఈ రీతిగా సుగాత్రి శాలినుల మూలమున నిరాడంబర ప్రేమ తత్త్వము నెరక పరచెను.

ప్రభావతీ, మధుర లాలసలు

ప్రభావతీ ప్రద్యుమ్నమున నాయక ప్రభావతి రాక్షసేశ్వరుడగు వజ్రబాహుని దుహిత. ప్రద్యుమ్నుడు నాయకుడు. కృష్ణుని కొమరుడు. ఇరువురును రాజవంశ సంజనితులు. ప్రభావతి రాజసగుణము గలది. ప్రేమ విషయమున ప్రభావతి మధుర లాలసు లేకుండ వచ్చును. ప్రేమ వలన గలుగు సంతసము సర్వాంగము ననుభవించును. మనస్సుమాత్రమే గాదు. ప్రభావతి వలవు మానసికమై నదిగాక ఆంగిక సౌఖ్యము వాంఛినది. గనుకనే తన నాయకుని దలంచి:

"అరలకి గరంబులై తిరేన వ్రియు
గొగిలింపగ నబ్బు గరములార" యని పలు విధములుగా దుఃఖించినది. అట్లే ప్రద్యుమ్నుడును

"నీ మోవి చిగురు తేనియలు గ్రొలె [illegible]
నీ మొలక నవ్వు వెన్నెల వలువగొనువాన
నీదు పాలిండ్ల నానెడు వక్షమను నాన"

యనుచు నాయికను గూర్చి పలవించెను. కావున నీరు కోరికలు దీరుటయే ప్రేమ పరిణామమగునెంచినట్లు తెలియును. అవి వేరవేరనిచో ప్రేమ లేదు. అంగతృప్తిమాత్ర మాశించునది ప్రేమ గానేరదు. ప్రేమోత్పత్తికి హృదయమే స్థానము గాని యంగములుగావు. ప్రభావతిలో నిట్టి మానసిక ప్రేమ గనుపించదు. విరహ బాధచే తన యవయవముల దురదృష్టములకు విలపించుట ఉత్తమ ప్రేమ లక్షణములుగావు.

కళా పూర్ణోదయమునందు ఉత్తర కథా భాగమునకు నాయక మధుర లాలస. ముందటి కళ భాషిణియే రెండవ పుట్టువున మధుర లాలస యయ్యెను. మణికంధరుడు కళా ప్రపూర్ణుడై యున్నాడు. పూర్వజన్మలో గణికయైన కలభాషిణి రాజకుమారి అయ్యెను. గంధర్వుడైన మణికంధరుడు రాజకుమారుడయ్యెను. ఈజన్మలో కలిసిన వీరికి రాజ వంశీయుల లక్షణము లన్నియు వచ్చెను. ప్రభావతి ప్రద్యుమ్నులయు, మధురలాలస కళాపూర్ణులయు ప్రేమలు తక్కిన ప్రబంధముల తెరగున వర్ణితములై గ్రంథము నందు తరువాతికథలో నొప్పును. మధుర లాలస వలవు ప్రభావతివలపులో రజోగుణ ప్రధానము. ఈర్ష్యాసూయలచే భర్తృ హృదయమున కిట్టి వలవు సంకటమునకు గారణమయ్యెను. కళా పూర్ణుని మొదటి భార్యయగు నభినవ కామదియందు కారణములేని వందియముచే తన యక్కను నిట్లు మధురలాలస తెలిపెను:

చ. విభు డిక వచ్చు టెప్పు డొకొ
విఘ్నములేమయినం ఘటిల్లునో
యభినవ కామదీ కృతములై,
నవి యాకెకు నాదు సంగమం
బభిమత మౌట కూడద యొ
క్కుడు నట్టివి గాని వాడు దు
ర్లభము గణించునే సుర వి
లాసిని వల్లభు డవ్య కాంతలన్.

అభినవకామది మధురలాలస నెచ్చటను గల్గియుటేదు సరిగదా మిక్కిలి యూనందించినది. ఇందువలన మధుర లాలస యొక్క కామాతిరేక స్వభావము నెరుంగ వచ్చును. కామముచే బ్రేరేపింపబడిన స్త్రీకి హృదయానందము లభించదు. మనస్సున కానంద మొనగని ప్రేమ కేవల మంగ తృప్తిని గల్గించునే గాని సంపూర్ణానందము నివ్వదు. అట్టియెడ వరులను గాంచి యసూయ గలుగును. మధురలాలస కట్టి యసూయ జనించినది. అందులకు గర్వము తోడైనది. సమస్త రాజ కిరీట రచితమణి సమూహముల తోడి యందియ లొసగునట్లు ప్రతిన గావించిన పిమ్మట యామె యొక్క ప్రేమ రసపూరిత వీక్షణములు భర్తపై బడినవి. ఈ రీతిగా నంతములు జెల్లించుకొనుటలో నభినవ కామది యేమాత్రము తక్కువ చదువుకొన్నది గాదు. ఈమె మగని శిరమును తన పాద రజముచే పునీతము గావించినది. "శుభతరమైన వినంచిక" నొసంగినంత నామె కోపము చల్లారినది.

ఇట్టి వలపులు కళంకరహితము లగునా! కానేరవు. రాజ సు [illegible] యుచితములై యుండును. తక్కినవారి కనుచితములే యగును.

ఈ యురువుర వలపునకును సుగాత్రి ప్రేమకును ఎంతో వ్యత్యాస మున్నది. సుగాత్రి యంగ సౌఖ్యము వాంఛక మానసికానందము వాంఛించెనై భర్తపై కోపంక మంగళ సూత్రము నిలిచియున్న నంతయే చాలునని తలంచి మనసార శాలినుని ప్రేమించి యాతని వలన నిరతిశయానందము ననుభవించెను. ప్రభావతీ మధురలాలస కట్టి యూనందమే లేదు.

సుగాత్రి ప్రభావతుల స్వభావములందు మరియొక వ్యత్యాసము గూడ గోచరించు చున్నది. ఎట్లనగా ? వలుకు వలులపై ప్రేమ యుండుట సాధారణము. అంతటితో తక్కిన వారిని గర్హించుట యేటి న్యాయము. సుగాత్రి భర్తను ప్రేమించినది. తల్లిని గూడ ప్రేమించినది. తల్లి యానతిచే భర్త కష్టముల పాలయ్యెనని తల్లిపై ప్రేమను వీడలేదు. తల్లి హృదయమునకు నొప్పి కలుగనివ్వక కార్య సౌలభ్యమును గాంచెను. ప్రభావతి యొనర్చిన కార్యము పతిత్వ విరుద్ధమైనది. ప్రద్యుమ్నుడు వజ్రబాహునితో సంగర మొనర్చు సమయమున "పితృవల్లభ భావము భారమాకుము"

"తాన చని మూల నున్న యు
మాన తదీయాసి దెచ్చి యొసగి" తండ్రిని

ఖండింపుమని ప్రభావతి భర్తనువురమాయించెను. రాక్షసకాంత యగుటచే స్వాభావికమగు నింతటి కాఠిన్యమును వహించిన దనవచ్చును. కాని స్త్రీ జన సామాన్యమగు దైన్యము నేని గనుబరచక పోవుట మిక్కిలి నైచ్యముగదా! వీరి వృత్తము లందు సహజ రాజస ప్రేమ వెరింగించెను.

శల్యా సురుడు

ఇతడు రక్కసుడు. దుర్గాదేవిపై వగ తీర్చు కొనుటకు కంకణము ధరించినవాడు. కఠోర దీక్షాపరుడైనను, ప్రేమ శూన్యుడుగాడు. దౌష్ట్యము ప్రేమ నడ్డపరచునది గాదు. అయినను అట్టి హృదయము గలవాని వలవు వినేక మైనది. గనుకనే [illegible] యాతనితో నిన్ను ప్రేమించెనా వెంచెబడెనో. వలితి మేమన: "నిన్ను మడియించినవానిని దప్పనితరుల నే వరింప" నని శపథము బూనుట. ఎంతటి భయంకరమైన దీ ప్రతిజ్ఞ! పాపము శల్యాసురుని ప్రేమకీడి శిక్ష. కళాపూర్ణుని వాధనిగా నెంచిన యీమె రక్కసుని వరింపదు. వలదని వప్పటికిని వెంబడించుటచే నిట్టి ప్రతిజ్ఞ బూనెను. ఇంతటితో నీమెపై వలవును శల్యాసురుడు వీడియుండవలసినది. కాని తమోగుణ ప్రధాను డగుటచే నామె వలదన్నకొలది వాని కామెపై వలవు మిక్కుటమైనది. ప్రేమ వలింపక పోయినను బాధ యుతని మాటలలోను, నడకలోను గనుపించును. ఏ కారణము వలన తన్నామె ప్రేమింపకున్నదో యాతని కర్థము గాలేదు. తా నేమో యభినవ కామదిని వలచెను. ఆమె యేల తన్ను వలచుటలేదు. ఇదియే యుతని పట్టుదల, చింత. వీనిలో బడి కొట్టుకొనుచున్నంతలో నితని దీక్ష పాయవయ్యెను. పిమ్మట శల్యాసురుడు అభినవకామదిచే తిరస్కరింపబడి దేవ్యాలయమున తన శిరస్సు గండకత్తెర కొనగి యామెచే, తనను చంపువాడు వెంటనే మరణించునట్లు వరము బొందెను.

ఈ వరమును బొందినంతనే శల్యాసురుని ధైర్య మతిశయించెను. మొదటి కోరిక మరల తలమోపెను. అభినవకామదిని తిరిగి వెంబడించెను. ఇట్లు తరుణులలో నాతనికి మరియొక యుపాయము గూడ తోచెను. ఏదనగా తన్ను చంపునట్టివాడు మరణించును గదుర యెవ్వరు నట్టి ప్రయత్నము గావింపరు. తనను చంపినవానినే వివాహ మాడగలవని ప్రతిన గావించిన యభినవకామది యాతి నెరవేరదు. భవిష్యత్తు వం దామెయే తన్ను వివాహమాడగలదు. ఇంతటి వలవు గలిగినవాడు శల్యాసురుడు. అభినవ కామదిచేత కరవాలము ధరించి తనను చంపుటకు యత్నించి తానే మరణించువేమో యని భీతిల్లిన యీతని ప్రేమ ఎంతటి విక్కట్టమైనది! అభినవకామది మాత్ర మాతని నుండి నేర్పుతో తరిగి రక్షణము గావించుకొనుచు శ్రీశైల పర్వతము వరకు దీసికొని వచ్చి మరల నా యసురుని నిరాశాప్పాదయునిగా నొనర్చెను. అప్పటికిని యాతి దామెపై వలవు విడక బలహీనునిగా దంబచేసెనా యనుచు నభినవ కామదికి తన శక్తి సామర్థ్యము నెరుకపరచెను. ఎంతయొనర్చినను అభినవకామది హృదయము కరుగలేదు. తుదకు పాము, మణికంధరుని అడ్డధారకు తన జీవనుల నర్పించుటయే ఫలితమయ్యెను. ఈ రీతిగా పింగళి సూరన శల్యాసురుని తిరస్కృత ప్రేమను మధుర తరముగా వర్ణించెను.

యజ్ఞ శర్మ

నిరతాన్న దాతయని గణన కెక్కిన సోమ శర్మ కుమారుడు యజ్ఞశర్మ. తన యనపాన కాలమున తనవలె నెడతెగక అన్నదాన మొనర్చునని కుమారునకానతిచ్చినపరమపదించెను. తండ్రిమాట వినుసరించి యడిగిన వారికి లేదనక యన్న మిడుచుండెను. అందులకై గృహమున గల సమస్త వస్తువులను విక్రయించి కడుపుకి ప్రియురాండ్ర సొమ్ములను గూడ తీసికొని తెగ నమ్మగా వచ్చిన ధనముతో నన్న మిడుచుండెను. ఇందువలన వితికి గల్గు ఫలితమేమి ? తండ్రి యాజ్ఞయు, చతురాగమ సంతానోదయమును.

యజ్ఞశర్మ భార్యలు వగల నమ్ముటతో తనివి నొంద వారిని గూడ విక్రయించెను. ఈతి దెంతటి వినేక శూన్యుడు ? భార్యలు లేనియెడల సంతానప్రాప్తి యెట్లు ? ప్రియురాండ్ర నమ్మి యొనను అన్నదానము గావించిన తత్ఫలితముచే సంతానోదయ మగునని యీతని మూఢ నమ్మకము. ఇల్లాండ్ర నమ్మిన వెనుక తద్వియోగ వ్యథ భారము పైపలేక దేశ ద్రిమ్మరి యయ్యెను. ఇత డొనర్చినది మహా నిమ్మర కృత్యము. యజ్ఞశర్మ భార్యలు పతివ్రతా శిరోమణులు. భర్త యొక్క కోరికను తీర్చుటకు తమ శరీరములపై నుండు సొమ్ముల నధిక ప్రీతిమెయి నాతని కర్పించిన యుత్తమ కాంతలు. ధన సంపాదనకై మగడు తమ్ము విక్రయించెనని తెలిసికొనలేక [illegible] మోహమునే తీసికొని పోవుచుండినని గోలుగొలున యెడ్డుమె సహింపజాలక జలధిలో దుమికిరి. తనిదయముగా యజ్ఞశర్మ కథా మూలమున కవి విప్రలంభ శృంగారమును వర్ణించెను. యజ్ఞశర్మను బోలిన తెలివి తక్కువవాడు, భార్యలను విక్రయించునట్టి నిమ్నరుబుడు లోకమునం దుండునా యని సందియము గలుగును. ఉన్నారని, ఉండురని సూరనార్యుని కావ్యము నమనరించి గ్రహింపవచ్చును.

ఈ రీతిగ పింగళి సూరనార్యుడు తన కావ్యము లందు వివిధములగు ప్రేమ వర్ణనలు గావించెను. ఇట్టి వివిత్ర కావ్య నిర్మాణము సూర్యనార్యుని స్వకపోల కల్పితము. ప్రభావతీ ప్రద్యుమ్న నాథ యొక్కటి ప్రఖ్యాత పొందిన [illegible] పూర్ణోదయ నిర్మాణ మాలను కెంతేని భళి నార్జించి పెట్టినది. ఇతరు లెవ్వరు ఇట్టి మార్గమును త్రొక్కియుండలేదు. ఈ కవి లోకమూడుడని సమగ్ర పండితీ ఎటిపి నెరుంగనలెనన్న నా మూలాగ్రమును నీతని గ్రంథములు పఠింపవలయును. ప్రతి పద్యమును రస గుళికయై, సరసపద విలసితమై, భావ గాంభీర్యము గలదై, మనో మోహనమై యొప్పు చుండును. సర్వ లక్షణోపేతమగు కావ్యములు సృష్టించి వివిధ ప్రణయముల విధములు వెలయింప జేసిన సూరన ధన్యుడు.

ఉ. ఎంగిలి త్రోవలం బడక
యొప్పుటి కవు నవీన కల్పనల్
సంగతముం బొవర్చి వరి
వ ప్రకృతిం గృతి గూర్చువట్టి నీ
రంగులు రక్తు లెవ్వరికి
రావు గదయ్య తలంచి చూడ హో
పింగళి సూరనార్య నుక
వీ! శుక నిర్మిత కృల్ల పద్మవీ!

నిమిత్తమాత్రులు

(4 వ పేజీ తరువ